నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

కొన్న భూమికి న్యాయం చేయాలని రైతు ఆందోళన

నవతెలంగాణ- మహబూబ్‌నగర్‌డెస్క్



తాను కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదని ఇతరులు కబ్జాకు రావడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. నవాబుపేట మండల కేంద్రం కు చెందిన మల్లేష్ యాదవ్ అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపైనే ఆందోళనలు చేపట్టాడు. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని తెలిపారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ -బాలానగర్



రబీ సీజన్లో రైతులు బోరుబావుల కింద వరి సాగు చేయడంతో బోరుబాలలో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు సాగు చేసిన వరి పంటలు ఎండిపోయాయి. గురువారం జిల్లా మండల వ్యవసాయ శాఖ అధికారులు మండల పరిధిలోని ఈరన్న పల్లి గ్రామంలో పరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్. వ్యవసాయ శాఖ అధికారి సుజాత మాట్లాడుతూ రైతులు బోరు బావుల కింద రబీ సీజన్లో హారితాడు పంటలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. వేసవిలో విద్యుత్ కోతలతో సహా బోరుబావులలో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోవటంతో వాటిని పరిశీలించారు.బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో రైతులు బోరుబావుల కింద వరి మొక్కజొన్న వేరుశనగ శ్రీవారి వడ్లను అధికంగా సాగు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, వ్యవసాయ శాఖ అధికారి సుజాత రైతులు పరిశీలించారు.

సంపూర్ణ వికాస నిలయాలు ప్రభుత్వ పాఠశాలలు

- ఎంఈఓ వి .కురుమూర్తి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణ వికాస నిలయాలుగా ఉంటున్నాయని అడ్డాకల్ మండల ఎంఈఓ వీ కురుమూర్తి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలంలో బుధవారం రాత్రి పొన్నకల్ ప్రాథమిక పాఠశాలలో పిల్లల సంబరాలు-పాఠశాల వార్షికోత్సవ గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పభుత్వ పాఠశాలలలో చదువుతోపాటు పౌష్టికాహారం,ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన విహార యాత్రలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణ వికాస నిలయాలుగా ఉంటున్నాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పేద,ధనిక, కుల, మత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి ఒకే చోట చదువుకునేటువంటి విజ్ఞాన కేంద్రాలుగా ప్రభుత్వ బడులు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసుకుని, గ్రామ ప్రజలు విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించుటకు ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలను అలరిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బాల్యం తిరిగి రాదన్నారు.బాల్యంలోనే చేసిన నృత్యాలు, ఆడిన ఆటలు, పాటలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. ప్రభుత్వ బడిలో అన్ని రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు,జీహెచ్ఎంలు రామలింగం, వి. ప్రకాష్, అడ్డాకల్ మండల మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, గ్రామ పెద్దలు ,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు డి జనార్దన్, జాకీర్‌పాష, దొరబాబు, స్వాతి, రవినాయక్ ,పొన్నకల్ గ్రామ ప్రజలు ,దుబ్బపల్లి,రాచాల, నందిపేట గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

బైపాస్ రోడ్డు మంజూరు చెయ్యండి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ డీకె అరుణ
- కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే, ఎంపీ



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డును నిర్మించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ డీకె అరుణ అన్నారు. కేంద్ర రోడ్డు రవాణా ,రహదారులు శాఖ మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీ లోని వారి కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ డికె అరుణ తో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు ఆవశ్యకతను కేంద్రమంత్రికి ఎమ్మెల్యే వివరించారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్ ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని తెలిపారు. అలాగే ఎన్నో నూతన విద్యాసంస్థలు, యూనివర్సిటీలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు అవుతున్నాయని, మహబూబ్‌నగర్ పట్టణానికి కేవలం ప్రధాన రహదారి ఒక్కటే ఉండడం, పెద్దపెద్ద వాహనాలు సైతం పట్టణంలో నుంచే వెళ్ళడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణ జనాభా కూడా అధికంగా ఉండడంతో సాధారణ వాహనాల రద్దీ అధికంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయుటకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళను ఢీ కొట్టిన కారు..

నవతెలంగాణ బాలానగర్

ఆరు బయట కూర్చున్న ఈద పద్మమ్మను కారు ఢీకొట్టి మృతి చెందిన ఘటన బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాలలో గురువారం చోటుచేసుకున్నది.ఎస్సై లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన తన ఇంటి ముందు ఆరు బయట ఈద పద్మమ్మ (65) కూర్చున్నది.బుధవారం ఉదయం ఇంటి ముందు కూర్చున్న సమయంలో గల్లీ నుంచి కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో కుటుంబ సభ్యులు గమనించి షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తంలించారు.చికిత్స నిమిత్తం షాద్‌నగర్లో వైద్యులు హైదరాబాద్ నిమ్స్ కు పంపంచారు. అక్కడే గురువారం చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్



నవాబ్ పేట మండల పరిధిలోని చౌడూరు గ్రామ పంచాయతీ చెందిన కురువ మల్లయ్య మరణించాడు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఉప్పగుంట శ్రీనివాస్ తనకు తోచిన విధంగా మల్లయ్య కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం 5100 రూపాయలు కుటుంబ సభ్యులకు శ్రీనివాస్ యాదవ్ అందించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు రాజు మల్లేష్ కృష్ణయ్య పాల్గొన్నారు.

రవిపై దాడి చేసిన వారిపై ఫిర్యాదు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

నవాబు పేట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దోరమోని జయమ్మ తన భర్త రవి తన సొంత పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పాలివారైన దొరమోని యాదయ్య,రాజెంద్రప్రసాద్, యాదమ్మ,బలుసుల చంద్రకళ అనే నలుగురు కలిసి ఇద్దరినీ దుర్భాషలాడుతూ చేతులతో కొట్టుతూ కాళ్ళతో తన్నుతూ చంపుతామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదంతా జనవరి నెల 25,2025న జరగగా పెద్దల సమక్షంలో మాట్లాడదామని సమయం దాటవేశారన్నారు. తమకు న్యాయం జరగలేదని తెలిపుతూ తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు.ఈ సంధర్భంగా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.

నత్త నడకగా‘ ఫ్లైఓవర్ బ్రిడ్జి’ పనులు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- ఎక్కడి దారులు అక్కడ మూసివేసిన పోలీసులు
- వ్యాపారం కోల్పోయిన చిరు వ్యాపారులు



నవతెలంగాణ- బాలానగర్

ఫ్లైఓవర్ వంతెన ఎప్పుడు పూర్తి అవుతుందోనని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు భారీ వాహనాలు వెళ్ళటంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలగడంతో అనేక సార్లు రాత్రింబగలు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి ప్రమాదాలు జరగకుండా ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ ఫ్లైఓవర్ పనులు నత్తనడకగా జరుగుతున్నాయి. దీంతో హైదరాబాద్ కర్నూల్ వెళ్లే ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంతకు మండలంలోని 37 గ్రామపంచాయతీల నుంచి కొనుగోలుదారులు చిరు వ్యాపారులు మండల కేంద్రానికి వచ్చి క్రియ విక్రయాలు జరుపుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దాటడానికి ఎక్కడి దారులు అక్కడ పోలీసులు మూసివేయడంతో అర కిలోమీటర్ దూరం వెళ్లి రా తిరిగి రావలసిన పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు తెలిపారు. నేషనల్ హైవే ఆ అథారిటీ అధికారులు పనులు వేగవంతం చేస్తే బ్రిడ్జి పనులు పూర్తి అవుతాయని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విరుపకళా సర్వీస్ రోడ్డులో చిరు వ్యాపారుల వ్యాపారం నిలిచిపోవటంతో సంత బజారులో



ఉన్న వ్యాపారం పూర్తిగా దెబ్బతినడంతో వ్యాపార సంస్థ యజమానులు ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి ప్రారంభమైనప్పటి నుండి చిరు వ్యాపారులకు వ్యాపారస్తులకు వ్యాపారం జరగకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.కిరాయి కట్టలేకపోతున్నామని వ్యాపారులు తెలిపారు. అటు ఇటు సర్వీసు రోడ్డులో వాహనాలు వెళ్లడంతో దుమ్ము ధూళి పేరుకుపోవడంతో వ్యాపార సంస్థ యజమానులు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు.

బాలానగర్ మండల బస్టాండు కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రజా ప్రతినిధుల అధికారుల ఆదేశాలనుసారం జాతీయ రహదారి నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ గత సంవత్సరము ఫ్లైఓవర్ పనులను ప్రారంభించారు.పనులు నతనడకగా జరగడంతో వాహనదారులు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు సర్వీసు రోడ్డులో వెళ్లే వాహనాలు ట్రాఫిక్ జామ్ కావడంతో కిలోమీటర్ వరకు లేచిపోతున్నాయి వాహనదారులు ప్రయాణికులు రోడ్డు దాటాలంటే అర కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో వాహనదారులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.



బడ్జెట్ సవరించి దళిత జనాభా కనుగుణంగా నిధులు కేటాయించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, ఎం కురుమయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దళితులకు అన్యాయం చేసే విధంగా ఉందని వెంటనే సవరించి దళితుల జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, ఎం కురుమయ్య డిమాండ్ చేశారు.గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ బస్టాండ్ చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు నిధులు కేటాయించాలన్నారు. అంబేద్కర్ అభయస్థానికి 75శాతం కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో దళితుల జనాభా 18 శాతం ఉంది.రాష్ట్రంలో 64 లక్షలు జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా కనుగుణంగా బడ్జెట్లో నిధులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2024- 25 సంవత్సరం బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించి, ఖర్చు చేసింది 9824 కోట్లు మాత్రమే సుమారు 70 శాతం నిధులు ఖర్చు చేయలేదన్నారు. 70శాతం నిధులు ఖర్చు చేయకుండా దళితుల అభివృద్ధి ఎలా జరుగుతుందన్నారు. ఇప్పుడు 40వేల కోట్లు కేటాయించినట్లు అంకెల్లో చూపిస్తున్నారు. కానీ ఖర్చు మాత్రం చేయరన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ లో ఏటా 750 కోట్లు కేటాయిస్తామని, అంబేద్కర్ 12 లక్షల రూపాయలు కేటాయిస్తామన్న ప్రభుత్వం కేటాయించలేదని వారు అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,సబ్ ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.దళితుల అభివృద్ధి శాఖకు మంత్రి ని నియ మించాలని వారు కోరారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టానికి నిధులు, కులాంతర వివాహం చేసుకున్న వారికి నిధులు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మనోహర్, పట్నం సంఘం జిల్లా నాయకులు చంద్రకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్,టౌన్ నాయకుడునందు, సురేష్,నాగరాజు, ఆనంద్,విజయ్ పాల్గొన్నారు.

ఓటర్ జాబితా మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఆన్లైన్లో రోజువారి ఓటర్ నమోదు అవుతున్న ఫాం 6,7,8 ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్లు తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం , 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు అదేవిధంగా అభ్యంతరాలు, చిరునామా మార్పు బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కలిపించిందన్నారు. సమావేశం లో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎపిక్ కార్డ్ తో ఆధార్ కార్డు లింక్ చేయాలని సూచించారు.సమావేశంలో సూచించిన సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్ లు నియామకం చేసి జాబితా సమర్పించాలని ఆమె కోరారు సమావేశంలో ఆర్డీఓ నవీన్,ఎన్నికల డిటి.జాఫర్ ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎండి. ఇద్రిస్,బి. జెపినుండి పి.రాజేందర్ రెడ్డి,వై. ఎస్ఆర్.సి. నుండి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపులో బీసీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



నవతెలంగాణ-జడ్చర్ల

బడ్జెట్ కేటాయింపులో బీసీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వమని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని బీసీ జాగృతి సేనకార్యాలయంలో బీసీజాగృతి సేనరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక పరిచయం 3 లక్షల 4వేల 965 కోట్ల వార్షిక బడ్జెట్ లో 56శాతం కు పైగా ఉన్న బీసీలకు కేవలం 11405 కోట్ల బడ్జెట్ కేటా యించి రాష్ట్రప్రభుత్వం బీసీలను దగా చేసిందన్నారు. బీసీ ల సమగ్ర అభివృద్ధికి పాటు పడా లన్నారు.ప్రైవేట్ రంగంలోకూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. లేని యెడల రాష్ట్ర ప్రభుత్వానికి బుదిచెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్ ,ప్రధాన కార్యదర్శిగొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, కార్మికవిభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

రెవెన్యూ కు వచ్చిన ఆర్జీలను పరిశీలించి పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలనుండి వచ్చే రెవెన్యూ సంబంధిత అర్జీలను పరిశీలించి తగిన కారణాన్ని సరిగ్గా వివరిస్తూ వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు సరిగ్గా రిప్లై ఇవ్వాలని, ప్రజావాణి ఫిర్యాదులను తిరస్కరించకూడదని, సిఎం ప్రజావాణి నుండి వచ్చే ఫిర్యాదులకు త్వరితగతిన సమాధానాలు ఇవ్వాలని, మండలంలో పని జరగడం లేదని జిల్లా స్థాయి ప్రజావాణికి భూ సమస్యల పై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొత్త దరఖాస్తులను తీసుకుని వాటిని పరిశీలించి స్థానిక ఎంఎల్ఏ లకు తెలియచేయాలని. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ఇవ్వాలని. హెడ్ క్వార్టర్ నుండి ఇరవై కిలోమీటర్ల దూరం లోపల వున్న దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గం లో రెండు నుండి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రపోజల్స్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులు, ధరణి వంటి అంశాలపై దృష్టి సారించాలని, ధరణి ఆపరేటర్లు, మీసేవ ఆపరేటర్లు ఇటువంటి తప్పు చేయకుండా వారిపై దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ అన్నారు. నేటి నుండి (మార్చి 21, 2025) ఎస్ఎస్‌సి పరీక్షలు మొదలవుతున్నాయని, ఉదయం 9:30 కు పరీక్ష మొదలవుతుందని, త్రాగునీరు, విద్యార్థులు నేల మీద కాకుండా కుర్చీలపై కూర్చుని ఎగ్జామ్ రాసే విధంగా ఏర్పాటు చేయాలని, వారికి ట్రాన్స్పోర్టేషన్ ప్రాబ్లం లేకుండా చూసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద పరిశుభ్రతను పాటించాలని, పరీక్ష కేంద్రాల లోపలికి విద్యార్థులకు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారుల మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, ఆర్డిఓ నవీన్, సర్వే అండ్ లాండ్ రికార్డు అధికారి కిషన్ రావు,గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్ మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలి



నవతెలంగాణ మహమ్మదాబాద్

ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్,సీఎంఓ బాలు యాదవ్ లు అన్నారు. గురువారం మండల పరిధిలో గాదిర్యాల్,నంచర్ల పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్, ఏఐ ల్యాబ్ లు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి కంప్యూటర్ ఆధారిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని, వెనుక బడిన విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో



అవసరం, ఈ అవకాశం ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజు నాయక్,గాదిర్యాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేశ్వర్,నంచర్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భీమ్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజీ,ఉపాధ్యాయులు రాములు, వెంకటేష్,రాజేశ్వర్ రెడ్డి,ఆనంద్,రేణుకా దేవి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చుకల సంతతిని పెంచుదాం : డా.సుకన్య

నవతెలంగాణ- జడ్చర్ల

పర్యావరణ సమతుల్యత లో ప్రతి జీవి తనవంతు పాత్ర పోషి స్తుంది. అలాగే ఊర పిచ్చుక కూడా తనవంతు పాత్ర పోషి స్తుం దని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల ప్రిన్సిపాల్ డా. సుకన్య పేర్కొన్నారు. డా. సదా శివయ్య ఆధ్వర్యంలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో పిచ్చుకల కోసం తైదలు, కొర్రలు, సామలు, ఊదలు, జొన్నలు లాంటి గింజలు, నీళ్లను ప్రత్యేక పాత్రలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సుకన్య మాట్లా డుతూ ఊర పిచ్చుక అనేది తెలుగు ప్రజల జీవనశైలిలో, పర్యా వరణంలో, సాంస్కృతిక దృష్టిలో ప్రాము ఖ్యతను కలిగి ఉందని, ఇవి ప్రకృతి సమ తుల్యాన్ని కాపా డడంలో ముఖ్య మైన పాత్ర



పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సుకన్యతో పాటు గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య, వైస్ ప్రిన్సి పాల్ శ్రీనివాసులు,వాలంటీర్లు రవీందర్, భరత్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి ఆటంకం కలిగించినా వారిపై చర్యలు తీసుకోవాలి

-చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఎస్సై విక్రం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

ఇంటి నిర్మాణానికి ఆటంకం కలిగించిన మల్లేష్, అతని భార్య వారి బంధువులపై చర్యలు తీసుకోవాలని బిక్కుమళ్ళ శ్రీరాములు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నవాబు పేట మండలంలోని ఎన్మనగండ్ల గ్రామ శివారులోని 645 సర్వే నెంబర్లు 20 గుంటల భూమిని 2001 సంవత్సరంలో గొల్ల సాయమ్మ దగ్గర కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంటిని ఆనాటి నుండి ఈ నేటి వరకు తానే కబ్జాలో ఉన్నానని అప్పుడప్పుడు పంటలు పండి ంచే వాడని తెలిపారు. సొంత అవసరాల నిమిత్తం ఇంటిని నిర్మాణం చేసి సెంటర్లు నిర్మాణం చేసుకునేందుకు పనులు ప్రారంభించగా అదే గ్రామానికి చెందిన బంక మల్లేష్ తన భార్య బంధు వులతో వచ్చి ఈ పొలం నాదని దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాన్ని ఆపి తనపై దాడులకు దిగేందుకు పాల్పడుతూ చంపుతానని బెదిరిస్తున్నారని తెలిపారు. లేకపోతే తానే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇచ్చిన ఫిర్యాదు పై పూర్వాపరాలు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రం తెలిపారు.

పేదలను పట్టించుకోని బీఆర్ఎస్ :ఎమ్మెల్యే జీఎమ్మార్



నవతెలంగాణ- మదనాపురం

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం ఆయన ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారాక్, రైతుబీమా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అబివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ము కానీ,రేషన్ కార్డులు కానీ ఇవ్వలేని దుస్తితి ఉండేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రశాంత్, వైస్ ఛైర్మన్ తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల నాగన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, దంతనూర్ గ్రామ అధ్యక్షుడు ఉప్పరి వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

సరళసాగర్ ద్వారా నీరందించండి

నవతెలంగాణ- మదనాపురం



సరళసాగర్ కాలువల ద్వారా పంటలకు పుష్కలంగా నీరందించాలని సీపీఎం మండల కార్యదర్శి వెంకట్‌రాములు అన్నారు. మదనాపురం మండలం నెల్విడి, నర్సింగపురం గ్రామంలో గురువారం సీపీఎం నాయకులు పర్యటించి సమస్యలపై సర్వే నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడి మూడు రోజులకోసారి సరళ సాగర్ ద్వారా నీరు వదలడంతో పొట్ట దశకు వచ్చిన వరి పంటలకు నష్టం వాటిల్లు తుందన్నారు. బోరు మోటర్లకు విద్యుత్ సరిగ్గా అందక పోవడంతో నీరు లేక పంటలు ఎండుతున్నాయన్నారు. అధికారులు దృష్టి సారించి సరళసాగర్ ద్వారా నీటిని పుష్కలంగా అందించి, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కోటకొండ చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లాగా ఇసుక ఉచితంగా ఇవ్వాలి

• బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్



నవతెలంగాణ-వనపర్తి

అన్ని రకాల నిర్మాణాలకు ఆంధ్రప్రదేశ్‌లాగా తెలంగాణలో కూడా ఇసుక ఉచితంగా ఇచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. గురువారం లేబర్ కార్యాలయం దగ్గర నిరసన తెలిపి కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంటు, ఇటుక, ఐరన్, కంకర వంటి మెటీరియల్ ధరలు పెరగడంతో సామాన్యులు ఇల్లు కట్టుకోలేక పోతున్నారన్నారు. గతంలో ఫ్రీగా దొరికిన ఇసుక కూడా ఖరీదైన సరుకుగా మారడం వల్ల భవన నిర్మాణ పనులు జరగక కార్మికులకు చేతినిండా పనులు దొరకడం లేదన్నారు. 2009 నుండి రెన్యువల్ కానీ 11 లక్షల పైన ఉన్న లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను యుద్ధ ప్రతిపాదికన రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల నాయకులతో నియమించాలని, వనపర్తి జిల్లాకు ఏసీఎల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను రెగ్యులర్ పోస్టును నియమించాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఏఎల్ ఓ గద్వాల్ జిల్లాకు రెగ్యులర్ పోస్ట్ కావడం ద్వారా వనపర్తికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి.కురుమన్న, బాలస్వామి, శ్రీకాంత్, సాయిలు, అశోక్, తిరుమలమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-పెబ్బేరు



కళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహద పడతాయని కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి ప్రజా వైద్యశాల డైరెక్టర్ డా.ఎల్.మురళీధర్ అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హైస్కూల్‌లో నిర్వహిం చిన 25వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు కళలపై ఆసక్తిని పెంచాల న్నారు. అలాగే బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలని తద్వారా వారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం గ్రామస్తులు చేయూత నందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన తల్లిదండ్రుల పాదపూజ, సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ యస్.చంద్రశేఖర్, ఎసిజిఇ గణేష్ కుమార్, ఎంఈఓలు జయ రాములు, మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, ప్రధానో పాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్, ఆర్‌డిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఈనెల ఐదు నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నాడు జరిగిన పరీక్షకు మొత్తం 5,763 విద్యార్థులకు గాను 5,613 మంది హాజరయ్యారన్నారు. 21 ,22 తేదీల్లో ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాధికారి ఘని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుండగా అందుకు 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్ష ఉదయం 9:30 నుంచి 12 :30 వరకు జరుగుతుందని విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురంకి చెందిన గొల్ల మన్యం గురువారం మృతి చెందాడు. స్థాని కుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకు డు టీసీ.నాగన్న యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మదనాపురం నాయకులు తదితరులు ఉన్నారు.

రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం

నవతెలంగాణ-పెబ్బేరు

రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. పెబ్బేరు పట్టణంలోని సర్వేనెంబర్ 369లో తమకు సంబంధం లేని పలు ప్లాట్లపై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించిన మోసగించిన బి.రాజు, ఎల్లయ్య పై తగు చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితుడు కిరణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఇరువురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి



• హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి

హమాలీలు, రవాణా రంగం, బీడీ కార్మికులు, భవన నిర్మాణ రంగం తదితర అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత, జీవన భృతి కల్పించాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణ హమాలీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు వెల్ఫేర్ బోర్డు, సంక్షేమ పథకాల అమలు కోసం శుక్రవారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీలు గత 30 ఏళ్లుగా దశలవారీగా అనేక ఉద్యమాలు చేపట్టినా నేటికీ వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, సామాజిక భద్రత చట్టం చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీ, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీ నియమించి బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. 11 లక్షల 50 వేల మందికి లేబర్ కార్డులను బోర్డు స్వయంగా రెన్యువల్ చేయాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్, గృహప్రసతి , అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని, మోటార్ వెహికల్ యాక్ట్ 2019ని సవరించాలని, ఓలా, ఓబలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే యాప్ లు తేవాలన్నారు. ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డు, సివిల్ సప్లై, బెవరేజెస్ వివరిస్తూ ఎఫ్సిఐ, స్టేట్ వేర్హౌస్ కార్పొరేషన్ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. బీడీ పరిశ్రమ ధ్వంసం చేసే కోప్టా చట్టం 2023 లో ఉపసంహరించుకోవాలన్నారు. జీఎస్టీ నుండి బీడీ పరిశ్రమను మినహాయించాలని, బీడీ కార్మికులకు గృహవసతి, పిల్లల స్కాలర్‌షిప్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని కేటగిరి కార్మికులకు జీవన భృతి రూ.4వేలు అమలు చేయాలని, డీజిల్ ధరలు, బీమా ప్రీమియం టోల్ చార్జీలను తగ్గించాలన్నారు. తోపుడుబండ్ల కార్మికులకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. వనపర్తి జిల్లా నుండి హమాలీలు అన్ని యూనియన్ల నుండి ఇందిరాపార్కు ధర్నాకు తరలి రావాలని, ఆటో కార్మికులు, డీసీఎం, లారీ తదితర డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని, భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ఇందిరాపార్కు ధర్నాను వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వనపర్తి పట్టణ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చంద్రయ్య, నాయకులు గోవిం దు, శివ, అడివన్న, ఆంజనేయులు, బాబు పాల్గొన్నారు.

సుందరంగా నల్లచెరువు ట్యాంక్‌బండ్

• కలెక్టర్ ఆదర్శ సురభి

నవతెలంగాణ -వనపర్తి



వనపర్తి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నల్లచెరువు ట్యాంకుబండ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంక్ బండ్‌పై మున్సిపాలిటీ ద్వారా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లచెరువు బండ్ కట్టకు ఇరువైపున అందమైన ఆర్చ్ నిర్మించాలని, భారీ వాహనాలు వెళ్లకుండా గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా ఉండేందుకు చెట్లను నాటాలని సూచించారు. ఓపెన్ జిమ్ ప్రదేశంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారం పది రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

వసతిగృహ భవనం పరిశీలన

రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కొనసాగుతున్న వసతి గృహ పునరుద్ధరణ పను లను కలెక్టర్ పరిశీలించారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి డీఈ సీతారామస్వామి, తహసీల్దార్ రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వరి పంటలను కాపాడాలి

జిల్లాలో ప్రస్తుతం సాగైప వరి పంటల ను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల కింద వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొన్నదని మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అందువల్ల వెంటనే దొడ్డు రకం, సన్న రకం ధాన్యాన్ని ఏ విధంగా గుర్తించాలి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉండాలి అనే విషయాల పై వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పామాయిల్ సాగుపై అవగాహన కల్పించాలి

సరైన సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఏడీలు మహిత, చంద్రశేఖర్, దామోదర్, ఉద్యానవనం, వ్యవసాయ శాఖ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే మేఘా రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి, బండరాయి పాకల నిర్వాసితులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిరెడ్డి అన్నారు. రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో గురువారం ఆయన ఐమాస్ట్ లైట్ల ప్రారంభించి హాస్పిటల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో గ్రామాలు ధ్వంసమయ్యాయన్నారు. గ్రామ కార్యదర్శి, ఎంపీడీవోపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రేవల్లి మండలంలోని కుంకలపల్లి, గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే మీ గ్రామానికి ఎంపీడీవో వస్తారని, మీ సమస్యను వివరిస్తే పరిష్కరిస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్‌రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి ,ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు



వీపనగండ్లలో..

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్, తాసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. కార్యాక్రమంలో ఏపీవో శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ కురుమయ్య, అంగన్వాడీ కార్యకర్తలు కమల, సుగుణ బాయి, మహేశ్వరి, సువర్ణ, ఎల్లమ్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమారులో..

వీపనగండ్ల: చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామా ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావును గ్రామస్తులు అభినంధిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, దండోరా మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, బత్తుల వెంకటయ్య, మేకల బుడ్డయ్య, మేకల మద్దిలేటి, కేతపాగ కృష్ణయ్య, అంబయ్య, ముగి మద్దిలేటి, మేకల శ్రీనివాసులు, సాకలి వెంకటయ్య, తూము కుంట శీను, గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమారులో..

రాష్ట్ర బడ్జెట్ బడుగుల బతుకులు మారేను

తె.జ.స. జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌బాషా

నవతెలంగాణ -వనపర్తి రూరల్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క బుధవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ బడుగుల బతుకులు మార్చేనా అని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఖాదర్ బాషా అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద ప్రజల సంక్షేమం కోసం ఇంత భారీ స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టడం బాగుందన్నారు. ఈ బడ్జెట్ తో రైతుల అభ్యున్నతి కొంకు బడుగు బలహీన వర్గాల ప్రజలు, మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని, ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర సంక్షేమం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆపద్బాంధవుడు కొన్నూరు శరత్‌రెడ్డి



నవతెలంగాణ-మదనాపురం

ఐదు గ్రామాల పంటపొలాలకు సాగునీరందించేందుకు కృషి చేసిన కొన్నూరు శరత్‌రెడ్డి రైతులకు ఆపద్బాంధవుడిగా నిలిచారని ఆయా గ్రామాల ప్రజలు అన్నారు. గురువారం నెలివిడి,నర్సింగాపురం,కొన్నూరు పెద్దతండా, కొన్నూరు, ద్వారకనగరం రైతులు నెలివిడి ఎత్తిపోతల పథకం వద్ద కొన్నూరు శరత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరత్‌రెడ్డి ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచన మేరకు లిఫ్ట్ మరమ్మతు చేయించి ఐదు గ్రామాల రైతులకు చెందిన దాదాపు 400 ఎకరాలకు సాగు నీరందించారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్‌స్వామి, కృపెందర్ రెడ్డి, బొగ్గు చంద్రన్న, తిరుపతయ్య, వడ్డే అంజన్న, చంద్రయ్య ,నాగిరెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను దైవంగా భావించాలి

• సీనియర్ సివిల్ జడ్జి వి.రజని



సదస్సులో మాట్లాడుతున్న డిఎల్ఎస్ఏ సెక్రటరీ రజని

నవతెలంగాణ- వనపర్తి

తల్లిదండ్రులను దైవంగా భావించి వారికి వృద్ధాప్యంలో సేవ చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. వనపర్తిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కనీస అవసరాలను తీర్చకపోయిన వారికి ఇంట్లో స్థానం కల్పించకపోయినా సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 ప్రకారం రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌కు కంప్లైంట్ ఇవ్వచ్చని తెలిపారు. అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ అమౌంట్ కోరవచ్చని తెలిపారు. పిల్లలు లేని వారి ఆస్తి తదనంతరం ఎవరికి చెందుతుందో వారి ద్వారా, దత్తత తీసుకున్న పిల్లల నుండి కూడా మెయింటెనెన్స్ కోరవచ్చని సూచించారు. ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు, ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు , విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో వివరించారు. న్యాయ సలహాల కోసం రూ.15,100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ కౌన్సిల్ ఎం.రఘు, జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, మండల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నాగేంద్రం గౌడ్ పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం యశోద హాస్పిటల్స్ మలక్పేట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఎస్పీ రావుల గిరిధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకోసారి లేదా కనీసం సంవత్సరానికి ఒకసారైనా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరపున ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మిషన్ మధుమేహ, టీబీ వంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ పరీక్షలు చేసి వాటిపై ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలు శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచడంలో పోలీసులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు ఐరన్ హ్యాండ్ ఆఫ్‌ద స్టేట్ అని పేర్కొన్నారు. వైద్య పరీక్షల్లో ఏమైనా సమస్యలు నిర్ధారణ అయితే వాటికి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఏ అధ్యక్షుడు బాబు, డాక్టర్ ఇంద్రనిల్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఉమామహేశ్వర్, సీఐలు, ఎస్సైలు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -మదనపురం

మదనాపురం మాజీ సర్పంచ్ రామ్ నారాయణ తండ్రి చంద్రమౌళి శెట్టి ఇటీవల మృతి చెందాడు. గురువారం ఆయన జ్ఞాపకార్థ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల నాయకులు హాజరై చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామ్ నారాయణను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిల్లి యాదగిరి, యూత్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు పెంచాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3,04,965 కోట్ల బడ్జెట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు ప్రస్తుత ప్రతిపాదనలకు ఎలాంటి పొంతనలేదని 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం మహిళలకు 2500 ఇస్తామన్న పథకానికి నిధులు సరిపడ కేటాయించలేదని కేవలం 4000 కోట్లు మాత్రమే ప్రతిపాదించారన్నారు. అదేవిధంగా 30 లక్షల కుటుంబాలకు ఇల్లు లేని వారు ఉంటే నాలుగు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రతిపాదన పెట్టారని, అసంఘటిత రంగ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల్లో పెద్ద ఎత్తున మహిళలు ఉన్నారని అదేవిధంగా ఇండ్లు లేని పేదలు కూడా ఈ దేశానికి సంపద సృష్టించే అసంఘటిత రంగంలో పనిచేసే వాళ్లే ఎక్కువ ఉన్నారని, అందుకని ఈ బడ్జెట్ కార్మికుల వ్యతిరేక బడ్జెట్ తప్ప కార్మికుల కోసం అదేవిధంగా సంఘటితరంగం, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వేతనాలు పెంపునకు గాని ప్రతిపాదనలు లేవన్నారు. అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇస్తామని చెప్పి 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు రాష్ట్రంలో ఉంటే కేవలం 5 లక్షల మందికి మాత్రమే పరిమితం చేయడంతో వ్యవసాయ కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. అంతే కాకుండా విద్యారంగానికి గతం కంటే 0.2శాతం నిధులు మాత్రమే పెంచారని, విద్యారంగమంతా ప్రైవేటు పరమయ్యిందని ప్రభుత్వ రంగంలోనే విద్యా వ్యవస్థ ఉండాలని, వేల రూపాయలు ఫీజుల దోపిడీ నీ అరికట్టాలంటే బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని, అంతేకాకుండా రేషన్ కార్డుల ద్వారా పేదలకు 14 రకాల సరుకులను ఇచ్చేందుకు కేటాయింపులు ఉండాలని మొత్తం సంక్షేమ సంఘంలో 6 గ్యారెంటీలకు ఈ ఏడాది కూడా అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు బడ్జెట్‌ను సవరించి నిధులు కేటాయించాలని అందుకే రేపు ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించబోతున్నామని, దీనికి హమాలీలు నిర్మాణ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, గ్రానైట్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు మల్లయ్య, యాదయ్య, సీఐటీయూ నాయకురాలు గున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాత బావితో దళితవాడకు ముప్పు

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఎస్సీ దళిత కాలనీలో పాత బావితో కుటుంబాల ఇండ్ల మధ్యలో ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రజా సమస్యలపై గురువారం సీపీఐ(ఎం) సర్వే అధ్యయనంలో మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పానుగంటి చిన్న రవి, కాలనీ చుట్టుపక్కల ప్రజలు బిజ్జ కృష్ణయ్య, పానుగంటి లక్ష్మయ్య, పానుగంటి రాములు, పానుగంటి బాలస్వామి, తైలి రామస్వామి, పానుగంటి వెంకటయ్య కాసిం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పది పరీక్షలు

నవతెలంగాణ-చారకొండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేశామని ప్రధానోపాధ్యాయులు భగవాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పది పరీక్షలు జరుగుతాయి. పరీక్ష ప్రారంభ సమయానికి మరో 5 నిమిషాలు అదనంగా అంటే ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. విద్యార్థులు ఉదయం 8.30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డీవైఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీని జిల్లా అధ్యక్షుడు వర్దం సైదులు ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా రంజిత్ కుమార్, కార్యదర్శిగా మహేష్, ఉపాధ్యక్షులు సాయి, సహాయ కార్యదర్శి కొండల్, కమిటీ సభ్యులుగా మధు, ఆంజనేయులు, రవి సంజు కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చింది. కానీ ఆ విషయాన్ని తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి రూ.4వేలు తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇవ్వక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపలేకపోవడంతో నిరుద్యోగులు నిరాశతో ఉన్నారని వారు గుర్తు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పరిశ్రమలని స్థాపించి నల్లమల నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగులకి చదువుకోవడానికి కోచింగ్ సెంటర్లని ఏర్పాటు చేయాలని అధికారులని కోరారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుంటే నిరుద్యోగులు కలుపుకొని ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

తెలకపల్లి బస్టాండ్ సందర్శన

నవతెలంగాణ- తెలకపల్లి

అచ్చంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ పిఎస్.దేవి గురువారం తెల్కపల్లి బస్ స్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి దాతలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో డిపో మేనేజర్‌తో మాట్లాడి తగిన చర్యలు చేపడుతామన్నారు. కంట్రోలర్ ఒక్కరే ఉండటంతో ఎదురయ్యే సమస్యలను సత్వరం పరిష్కరించడం కోసం రెండు రోజుల్లో ఇంకొకరిని ఏర్పాటు చేస్తామన్నారు. బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత గురించి వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అసిస్టెంట్ మేనేజర్ వెంట టీఐటు జి.గోవర్ధన్ ఉన్నారు. కార్యక్రమంలో బస్‌స్టాండ్ కంట్రోలర్ ఏ.వెంకటేష్ తదితరులున్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను పెద్ద కార్పాములలోని ఉంచాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను బ్యాంకు సిబ్బంది పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి మార్చాలని ప్రయత్నిస్తున్నారని, ఇట్టి విషయాన్ని మానుకొని పెద్దకార్పాముల గ్రామంలోని బ్యాంక్ సేవలు అందించే విధంగా సిబ్బంది ప్రయత్నించాలని మండల యువ మోర్చా అధ్యక్షుడు సాతాని శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలు పెద్ద కార్పాముల గ్రామ చుట్టుపక్కల 16 గ్రామాలకు ప్రజలకు సేవలు అందిస్తుందని, పింఛన్‌దారులకు, క్రాప్‌లోన్, ఇన్సూరెన్స్ ఖాతాదారులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. అధికారులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ మార్పు వెంటనే విరమించుకొని పెద్దకార్పాముల గ్రామంలోనే బ్యాంక్ సేవలు అందించే విధంగా తోడ్పడాలని లేనిపక్షంలో గ్రామస్తులు, 16 గ్రామాల ప్రజలు బ్యాంకు ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన పావనం బాలపీరు గ్రామపంచాయతీ, పారిశుద్ధ కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని గాదరి చంద్రశేఖర్ ఈ విషయాన్ని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, ప్రతాప్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి దశదినకర్మల నిమిత్తం రూ.5వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎం.తిరుపతయ్య, పావనం చిన్న నరసింహ, గుర్రాల వెంకటయ్య, చింతకింది వెంకటయ్య, పావనం భరత్ కుమార్, గుర్రాల పెద్ద నరసింహ, అవుట పెద్ద రాముడు, జి.శివ, కురువమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జాగృతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చారకొండ : మండల కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎంజేఎస్ - సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృష్ణ మహరాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంజేఎస్ నాయకులు విజయ్ మహరాజ్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మహరాజ్, ఉపాధ్యక్షులు మల్లేష్, జాగృతి నాయకులు వెంకటయ్య శంకర్, నాగరాజ్, ఉదయ్, శివ, యం.వెంకటయ్య, జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్ష ఫలితాలలో..
జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



పదో తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని, జిల్లాలో 10వ తరగతి పరీక్షల కోసం 60 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని, దోమలపెంట, ఎస్ఎల్‌బీసీ ఇన్లేట్-1 ఆఫీస్ నుంచి కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరుకానున్న 10,598 మంది విద్యార్థులు, ఒత్తిడి, ఆందోళన, గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకండి, ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణ కోసం కట్టుదిట్ట మైన భద్రత ఏర్పాట్లు పదో తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం, సకాలంలో పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలి. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి,పరీక్షా కేంద్రాల చుట్టూ 144 సెక్షన్, 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎస్పీ, కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా విద్యార్థులందరూ శ్రద్ధగా పరీక్షలను రాయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ప్రశ్నా పత్రాల రవాణా భద్రత కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షలు ముగిసిన తర్వాత సమాధాన పత్రాలను పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య తరలించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, పదో తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం : డీఈఓ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో నేటి నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైందని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో వసతుల కల్పన తదితర అంశాలను గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల విద్యాలయంలో ఏర్పాట్లను డీఈఓ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో పది పరీక్షల కోసం 60 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కేంద్రాల్లో 10,553 మంది రెగ్యులర్ విద్యార్థులతో పాటుగా 45మంది విద్యార్థులు ప్రైవేట్‌గా పరీక్షలకు హాజరు కానున్నారు. ఇప్పటికే జిల్లాకు వచ్చిన పరీక్ష పత్రాలను 18 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. పరీక్ష నిర్వహణ కోసం 650 మంది సిబ్బందిని కేటాయించామని, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించామని, నేటి శుక్రవారం నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఉంటాయని చెప్పారు. అయితే భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం పేపర్లను ఈ ఏడాది వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తున్నారు. ఈ రెండు పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఓఎంఆర్ పత్రంపై ముద్రించిన వ్యక్తిగత వివరాలను విద్యార్థులు పరిశీలించాలి. సరిగా లేకపోతే ఇన్విజిలేటర్‌కు తెలియజేయాలి. ఓఎంఆర్ పత్రంపై ఉన్న గడిలో ఆన్సర్ బుక్‌లెట్ సీరియల్ నంబర్ తప్పనిసరిగా రాయాలి. ప్రశ్నాపత్రం ఇవ్వగానే ప్రతి పేజీ పైన హాల్ టికెట్ నెంబర్ రాయాలి. ఆన్సర్ బుక్ లెట్ పై మాత్రం హాల్ టికెట్ నెంబర్, పేరు రాయరాదు. సంతకం చేయరాదు. ప్రశ్నాపత్రంపై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని ఆయన తెలిపారు. పదో తరగతి ప్రశ్నాపత్రం పై ఈసారి క్యూఆర్ కోడ్ తోపాటు ఒక సీరియల్ నంబరును ప్రతి పేజీపైనా ముద్రిస్తున్నారు. ఎక్కడైనా ప్రశ్నాపత్రం ముందే బయటకు వస్తే వెంటనే గుర్తించడానికి ఇంటర్ తరహాలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇంటర్, ఓపెన్ స్కూల్ సొసైటీ తరహాలో 24 పేజీల ఆన్సర్ బుక్‌లెట్ ఇస్తారు. సైన్స్‌ను ఈ సారి రెండు వేర్వేరు రోజుల్లో (భౌతికశాస్త్రం, జీవశాస్త్రం) నిర్వహిస్తున్నారు. ఈ రెండు పరీక్షలతో పాటు ఒకేషనల్ పరీక్షలకు 12 పేజీల బుక్‌లెట్ ఇస్తారు. ఈసారి అదనపు షీట్లు ఇవ్వరు. విద్యార్థులు నేరుగా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. హాల్ టికెట్లను ఆయా పాఠశాలలకు ఇప్పటికే పంపించాం. విద్యార్థులు వెబ్‌సైట్ **www.bsetelangana.gov.in** నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హైదరాబాద్‌లోని పరీక్షల విభాగం కార్యాలయంలో 24గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 040-23230942 నంబరుకు ఫోన్ చేయవచ్చు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని 9440648324, 9885017701 అధికారుల నంబరులో సంప్రదించవచ్చన్నారు. 5 నిమిషాల ఆలస్యం వరకు మాత్రమే అనుమతిస్తారు. పరీక్షలు ఉదయం 9.30గంటలకు ప్రారంభమవుతాయని, అయితే 5నిమిషాలు వరకు అలస్యమైనా అనగా, 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. అయితే జిల్లాలో పరీక్ష కేంద్రం ఎక్కడుందో ముందు రోజే చూసుకుంటే మంచిదని, రవాణా సమస్యలతో పాటు ఇంటి నుంచి పరీక్ష కేంద్రం వద్దకు వెళ్లే దూరం, సమయాన్ని అంచనా వేయవచ్చు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జీట్స్‌లకు అనుమతి లేదు. అభ్యర్థులు హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేలులకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డీఈఓ వెంట కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులున్నారు.

మానసిక వ్యక్తుల పట్ల సహృద్భావంతో మెలగాలి

- డిప్యూటీ చీఫ్ లీగలేట్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసీపీ శ్రీరామ్ ఆర్య

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మానసిక వైకల్యం చెందిన వ్యక్తుల పట్ల సమాజం సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడలని డిప్యూటీ చీఫ్ లీగలేట్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసిపి శ్రీరామ్ ఆర్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా చైర్మన్, సెక్రెటరీ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ఆయన హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తులలో ఉండే తేడాలను వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతా పరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి గౌరవించాలన్నారు. వైకల్యం గల వ్యక్తుల పట్ల హింసించిన క్రూరంగా ప్రవర్తించిన అసహ్యంగా మాట్లాడిన అగౌరవపరిచిన వారికి జైలు శిక్ష ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ఇతర అనుకోని ప్రమాదాల నుండి వైకల్యం గల వ్యక్తులకు ఇతర వ్యక్తులతో సమానంగా రక్షణ భద్రత కల్పించాలని వారికి ఓటు హక్కు ఉంటుంది. వారికి సంతాన ఉత్పత్తి కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించాలన్నారు. వికలాంగులు తమ సమస్యల గురించి ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి వినియోగించుకోవాలన్నారు. మరే ఇతర సమస్యలు సందేహాలు ఉన్న ఉచిత న్యాయ సలహాలు సూచనల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ శెట్టి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజల ప్రభుత్వం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఒక్క రోజులోనే మూడు చారిత్రక ఘట్టాల అమలు.. ప్రజా సంక్షేమానికి.. ప్రజల అభివృద్ధికి సోపానాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంటకయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ముఖ్యమంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే చిత్రపటాలకు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఏకగ్రీవ తీర్మానం చేయడం, ఎస్సీల హక్కులను పరిరక్షిస్తూ, వర్గీకరణకు చట్టరూపం ఇవ్వడం ద్వారా సమాజంలో సామాజిక న్యాయానికి మరింత బలమైన మద్దతు తెలపడం అభినందనీయమన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ న్యాయసమ్మతంగా, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని, బీసీ హక్కులకు చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి తగ్గుతుందని గుర్తు చేశారు. యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే ధృఢ సంకల్పంతో వేసిన బలమైన అడుగు.. రాజీవ్ యువ వికాసమని, యువతకు స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ, భవిష్యత్తును మెరుగుపరచే దిశగా కొత్త పథకం ఆవిష్కరణ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉరుకొండ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలమేధావి సుప్రీత్ భళా..!

- స్వంత మెదస్సుతో సోలార్ ఛార్జిగ్ సైకిల్ తయారీ
- చిన్నప్పటి నుంచి ప్రయోగాలపైనే మక్కువ
- సహకరిస్తే అద్భుతాలు సృష్టిస్తా

నవతెలంగాణ-ఉప్పునుంతల



భళారే బాలమేధావి అంటూ పొగుడుతున్నారు ఆ విద్యార్థిని. ఎప్పుడు సృజనాత్మకంగా ఆలోచించే బుడతడు ఈసారి మరో కొత్త ఆలోచన ఆచరణలో పెట్టాడు. సోలార్ ప్లేటును అమర్చి తొక్కకుండా మోటార్ సాయంతో పరిగెత్తేలా సైకిల్ తయారు చేశాడు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన పాపిశెట్టి కల్పన, మధుసూదన్ దంపతుల కుమారుడు, 7వ తరగతి విద్యార్థి సుప్రీత్‌కు 4వ తరగతి నుంచే కళలపై ఆసక్తి ఉంది. సుద్ద ముక్కలపై కళారూపాలు, థర్మకోలుతో ఆలయాలను తయారు చేసేవాడు. ప్రస్తుతం టీవీలో చూసి సరికొత్త ఆవిష్కరణ చేశానని పేర్కొన్నాడు. సోలార్ ప్లేట్, మోటార్, ఇతర విడిభాగాల కోసం రూ.10 నుంచి 15వేలు ఖర్చుపెట్టి సైకిల్ పైన సోలార్ ప్లేట్ ఏర్పాటు చేసి దాని ద్వారానే ఛార్జింగ్ అయి సైకిల్ నడిచేలా రూపొందించాడు. సైకిల్ ముందు భాగంలో లైట్‌తో రాత్రివేళ కూడా నడిపే వెసులుబాటు కల్పించాడు ఆ బుడుతడు. ఈ సైకిల్‌ను స్విచ్చుతోనే స్టార్ట్ చేయొచ్చు. సుప్రీత్ ఆచోచనలను పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నికృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



రాణి ఇందిరాదేవి అల్యూమిని వెల్ఫేర్ సొసైటీ ఆరా..

చిన్న వయసులో బాలమేధావి ఆలోచన విధానాన్ని భవిష్యత్తు ప్రణాళికను గుర్తించాలనే ఉద్దేశంతో గురువారం మండలంలోని విద్యార్థి విద్యనభ్యసిస్తున్న మైల్ స్టోన్ స్కూల్ వద్దకు రాణి ఇందిరా దేవి అల్యూమిని వెల్ఫేర్ సొసైటీ కొల్లాపూర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కటికనేని సాయిప్రసాద్ రావు ఆదేశాల మేరకు సొసైటీ మెంబర్ బండి వెంకట్ రెడ్డి ఎల్లూరు ఆధ్వర్యంలో విద్యార్థిని కలుసుకొని తాను తయారు చేసిన సోలార్ చార్జింగ్ సైకిల్ వారు పరిశీలించి తన మేధస్సుపై ఆరా తీశారు. చిన్న వయసులోనే విద్యార్థి ప్రతిభను మెచ్చి శాలువాలతో సత్కరించి వెయ్యి రూపాయల నగదు బహుమతి అందజేసి అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కట్ట అనంత రెడ్డి, పిరట్వాన్‌పల్లి వీరోజు చంద్రమౌళి, పాఠశాల యాజమాన్యం, విద్యార్థి తండ్రి పాపిశెట్టి మధు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాడుదాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



మండల కేంద్రంలో ఉన్న ఇళ్ల స్థలాల భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఉద్దేశించి ఈశ్వర్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం గత 20ఏళ్ల క్రితం మంకాలమ్మమిట్టలో 13 ఎకరాల 39 గంటల భూమిని పేదలకు పంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాలకులు మారిన పేదలకు మాత్రం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అనేకమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనం కొనసాగిస్తూ చాలా దుర్భరంగా జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించి పిల్లలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల జిల్లా నాయకులు ఈశ్వర్, మండల నాయకులు ఎస్.హనుమంత్, తిమ్మస్వామి, వెంకట్‌స్వామి, శ్రీనివాస్, వెంకటమ్మ, చిట్టెమ్మ పెంటయ్య, ఖాదర్ బి, బాలస్వామి, అనంతమ్మ, అనంతమ్మ పద్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తంకు అధిక నిధులు కేటాయించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు

నవతెలంగాణ-కల్వకుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంబేద్కర్ అభయ హస్తం పథకానికి అధిక నిధులు కేటాయించి, ఖర్చు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీలకు అంకెల గారడీగానే ఉన్నది. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు విజయ్,రాము, హమాలి సంఘం నాయకులు బాలయ్య, ఆంజనేయులు, యాదయ్య ఉన్నారు.

నీటి శుద్ధికరణ యంత్రాన్ని ప్రారంభం

నవతెలంగాణ- తెలకపల్లి



మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నీటి శుద్ధికరణ యంత్రాన్ని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ యంత్రాన్ని రూ.4 లక్షల ఖర్చుతో సీడీఎఫ్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సుధాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సీడీఎఫ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నరేష్, డీఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ ఎం.యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ సర్పంచ్ బాలాగౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, పీఆర్‌టీయూ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

నవతెలంగాణ - ఊరుకొండ

మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నందున మండలంలోని అన్ని గ్రామాల మహిళలు, చిన్నారులు, ప్రతి ఒక్కరు మానవ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కృష్ణదేవ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామ సంఘ అధ్యక్షురాలకు, వీవోఏలకు మానవ అక్రమ రవాణాపై శిక్షణతో పాటు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నందున తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియాపైన అవగాహన, రాబోయే రోజులలో గ్రామ సంఘ సమావేశంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల చట్టాలపైన 100, 1930 సైబర్ క్రైమ్ రక్షణ పైన కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమిత్రమ్మ, ఏపీఎం సంతోష్, సీసీలు సునీల్ కుమార్, ప్రభాకర్, మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు పాల్గొన్నారు.

గ్రూప్-2లో మెరిసిన పేదింటి బిడ్డ

- మొదటి ప్రయత్నంలో రెండు ఉద్యోగాలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం పెద్దూరు గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ దండు రమేష్ మొదటి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలలో అర్హత సంపాదించారు. 2016లో బీటెక్ పూర్తి చేసిన రమేష్ కొంతకాలం ప్రయివేటు ఉద్యోగం చేశారు. ఎలాగైనా ప్రభుత్వం ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌లో ఉంటూ గ్రూప్స్‌కు శిక్షణ పొందారు. 2021 నుంచి బట్టి విక్రమార్కుడిలా పట్టుబట్టి కఠోర ప్రయత్నం చేశారు. గ్రూపు-2కు హాజరయ్యి తొలిప్రయత్నంలోనే 373 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 394వ ర్యాంకు సంపాదించారు. తన ర్యాంకు ప్రకారం గ్రూపు-2 ఉద్యోగం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు గ్రూపు-3 ఫలితాల్లో 420 ర్యాంక్ సాధించారు. రాబోయే రోజుల్లో గ్రూప్-1 సాధించడమే లక్ష్యమని రమేష్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. తల్లి రాములమ్మ తండ్రి వెంకటయ్యలతో పాటు వారి నాయనమ్మ కష్టార్జితంతో చదివానని నాకు మా తాత ఆదర్శమని ఆయన చెబుతున్నారు. మంచి ర్యాంకు రావడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా దాశరథి శత జయంతి

నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో దాశరథి శతజయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్న ప్రఖ్యాత తెలంగాణ కవి, రచయిత, దాశరథి కృష్ణమాచార్యలని, ఆయన ప్రతి ఆలోచన, ప్రతి రచన, ప్రతి కవిత్వం, అణగారిన బక్కోడి కోసమని, నిరంతరం దోపిడీకి వ్యతిరేకంగా సమాజం వెట్టికి వ్యతిరేకంగా కలం పట్టి పోరాడిన సామాజిక ఆలోచన పరుడని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయుధం పట్టి నైజాం వ్యతిరేకంగా పోరాడిన వీరుడిని, ఎంతోకాలం అండర్ గ్రౌండ్‌లో ఉండి రచనలు పోరాటాలు చేసిన చరిత ఆయనకు ఉందని, జైల్లో ఉండి సైతం నైజాం వ్యతిరేకంగా రచనలు సాగించిన ప్రముఖుడని ముఖ్యవక్తగా విచ్చేసిన తంగిరాల చక్రవర్తి కొనియాడారు. తెలంగాణ సాహితి, కల్వకుర్తి సాహితీ సమితి వారి ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని యూటీఎఫ్ భవనంలో దాశరథి శతజయంతి సందర్భంగా 'దాశరథి సాహిత్య సమాలోచన' అనే కార్యక్రమం అల్వాల లక్ష్మణామూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు పాల్గొని దాశరథి సాహిత్యంపై తమదైన శైలిలో పద్యాలు, పాటలు అల్లి వినిపించడం గొప్ప విశేషం. దాశరథి సినిమా పాటలు, ఆయన కథలని, కావ్యాలని నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాహితీ జిల్లా కార్యదర్శి వహీద్ ఖాన్, ఏపీ మల్లయ్య, కే.వెంకటేశ్వర్లు, టి.సుజాత, సుబ్బయ్య, రామకృష్ణారెడ్డి, సదానందం, ఏ.వెంకటేశ్వర్లు, రఘు, రాములు గౌడ్, కిషోర్, జంగయ్య, సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్‌కు యూనియన్ చేయూత

బల్మూరు : మండలంలోని గోదల్ గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ అంజి మూడు రోజుల క్రితం బైక్ ప్రమాదంలో ఎడమ చేతికి తీవ్ర గాయాలు కావడంతో అచ్చంపేట తాలూకా ఫోటో అండ్ వీడియో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ బాధ్యత ఫోటోగ్రాఫర్ అంజికి తోడుగా మా వంతుగా మేము ఆదుకునేందుకు వచ్చామని తెలిపారు. బాధితునికి ధైర్యం చెప్పి మేమున్నామంటూ ముందుకు వచ్చి రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా ఫోటో అండ్ వీడియో యూనియన్ అధ్యక్షులు తాటికొండ గిరి, ప్రధాన కార్యదర్శి బాలరాం, కోశాధికారి సలేశ్వరం, ప్రచార కార్యదర్శి పిల్లి బాలరాజు, ఫోటో యూనియన్ సభ్యులున్నారు.

మానక్ ఇన్స్పైర్ అవార్డుకు..
దామరగిద్ద గురుకుల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్రం నుంచి జపాన్ సుకుర అంతర్జాతీయ సదస్సులో విద్యార్థుల మేధాశక్తిని ప్రదర్శించేందుకు వారి ప్రతిభను వెలికి తీసే 11 వ జాతీయస్థాయి మానక్ ఇన్స్పైర్ అవార్డు పోటీల్లో ముగ్గురు విద్యార్థులు ఎంపికయితే, అందులో నారాయణపేట జిల్లా దామర గిద్ద సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి శివారెడ్డి ఎంపిక కావడం నారాయణపేట జిల్లాకే గర్వ కారణం అనే కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 15 నుంచి జూన్ 21, 2025 వరకు జపాన్ ప్రభుత్వం శకుర సైన్స్ ఉన్నత పాఠశాల ప్రోగ్రాం ఆవిష్కరణకు రూపం పోస్తూ సైన్స్ శక్తిని చాటి చెప్తున్న మేధాశక్తి కలిగిన విద్యార్థులకు అవకాశం కల్పించిందన్నారు. భారత దేశం నుంచి 54 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భాగంగా కొబ్బరి పీచుతో చేసిన కుండీలతో ప్లాస్టిక్ కుండీల వాడకాన్ని నిరోధించి పర్యావరణాన్ని కాలుష్య రహితం చేసే ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థి అంతర్జాతీయ స్థాయి సైన్స్ సదస్సులో పాల్గొనడానికి జపాన్ వెళ్లడం నారాయణపేట జిల్లా పేరును కిరీటంలో వజ్రం ల మెరిసేలా చేసినందుకు విద్యార్థి ఏ.శివారెడ్డి గైడ్ టీచర్ జరీనా ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులులను కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరులా సన్మానించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి డా.గోవిందరాజు, సైన్స్ అధికారి భాను ప్రకాష్ అభినందనలు తెలిపారు.

'పది' పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుంచి ఏప్రియల్ 4 వ తేదీ వరకు (144) సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయ డం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 7,631 మంది విద్యార్థులకు జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. పరీక్ష సమయంలో పరిస రాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసి వేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా (144) సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజ లు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీ సులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. పరీక్షా కేంద్రాల పరి సర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు కంగా రుగా వెళ్లవద్దు, సమయానికి బయలుదేరాలి, రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

కాంగ్రెస్ తోని అన్ని వర్గాలకు న్యాయం జరుగు తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ చట్టసభలో ఆమోదం తెలుపడంతో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవం త్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి బట్టి విక్ర మార్క , తెలంగాణ గడ్డం ప్రసాద్ చిత్రపటాలకు మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం జరగాలని ఉద్దేశ్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా పనిచే స్తున్నారన్నారు . దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ చట్టసభలో ఆమోదం తెలపటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివరామరాజు , గోవిందప్ప , కాంగ్రెస్ నాయకులు మహేష్ రెడ్డి , కోక్కు శంకర్ , మోహన్ రెడ్డి , జగదీష్ గౌడ్, డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ , అజీమ్ కోక్కు లింగం, దత్తు , జలాల్ ,అమీన్ పూర్ శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు, కార్య కర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ఎంఐఎం మండలం మాజీ అధ్యక్షులు అబ్దుల్‌మునీర్



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఇందు కోసం కృషి చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉందని హజ్ సొసైటీ జిల్లా మెంబర్ ,ఎంఐఎం మండల మాజీ అధ్యక్షులు అబ్దుల్ మునీర్ అన్నారు. గురువారం నవ తెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు నేడు జరిగే పదవ తరగతి పరీక్షల నిమిత్తం పరీక్షల విద్యార్థులు మంచిగా చదివి పరీక్షలు వ్రాసి వాటిలో మంచి మార్పులు సాధిం చాలని పేర్కొన్నారు. మొదటిగా ప్రశ్నపత్రం మం చిగా చదివి మొదటిగా ప్రశ్నలకు వచ్చిన జవాబులు రాయాలని సూచించా రు. విద్యార్థులు పరీక్షలలో సమయపాలన పాటిం చాల న్నారు. ఊట్కూర్ టౌన్‌లో ఉన్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మొదటి రెండవ (ర్యాంక్) సాధించిన విద్యార్థులకు వెండిమెడల్ బహుమానంగా తా ను సొంతంగా ఇవ్వడం జరు గుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగితే తల్లిదండ్రులతో పాటు గ్రామానికి గౌరవంగా ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో మంచిగా చదివితే భవిష్యత్తు మంచిగా ఉంటుందని పేర్కొన్నారు చదువుతున్న విద్యార్థులకు చదువు కోసం తమ అందరి సహకారం ఉంటుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్షల లో విద్యార్థులందరూ వందశాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . పదో తరగతి అనంతరం విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థికఇబ్బందులు ఎదురవుతే తనవంతు సహకారం ఉంటుందన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

బీసీలకు చట్టసభల్లో, ఉద్యోగాలో 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా జిల్లా కేంద్రంలో యువ నాయకులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కురువ మనోజ్, పట్టణ అధ్యక్షుడు సలీం, దొడ్డి కథలప్ప అలియాస్ కార్తీక్, గడ్డం వినోద్, జరంగ్ రా ము, మాసి పవన్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాన్ని..
గడువులోపు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ లో వంద శాతం టార్గెట్ ను నాలుగు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. మిగతా మండలాలలో వంద శాతం టార్గెట్ పూర్తయినా దామరగిద్ద మండలంలో ఇంకా 94 శాతమే ఉండటంతో కలెక్టర్ ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఎంటర్ ప్రైజెస్, అకౌంట్స్ నిర్వహణ ఎంత వరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగారు. కొన్ని గ్రామాలలో ఉపాధి పనులకు కేవలం పదిమంది మాత్రమే వస్తున్నారని, కూలీలను మొబులైజ్ ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపీడీవో మండలంలో ఏం చేస్తు న్నారని నిలదీశారు. పనితీరు మెరుగు పరుచు కోవాలని సూచించారు. సమావేశానికి టెక్నికల్ అసిస్టెంట్ హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఎంపీడీవో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, తహసీల్దార్ జలీల్, అదనపు డీఆర్డిఓ అంజయ్య, డీపీఎం జయన్న, ఏపీఎం, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని.. తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం ఉంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిల్వ ఉంచిన మందులను, వ్యాక్సిన్లను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందే వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే కుటుంబ తగాదాల వల్ల చెవికి గాయమై చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన దామర గిద్ద మండల కేంద్రానికి చెందిన వివాహిత తో కలెక్టర్ మాట్లాడారు. నిబం ధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి, తహసీల్దార్ జలీల్, ఎంపీడీవో సాయి లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్రంలో అణగారిన వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం, ఎస్సీ వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందడంతో గురువారం నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు, నియోజక వర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ని శాలువా, పూలమాల లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం పెద్ద సాహసోపేత నిర్ణయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కిస్ కీ కితి ని ఆబాది - ఉతిని హిస్సేదారి (దేశంలో ఎవరు ఎంత ఉన్నారో వారికి అంత భాగస్వామ్యం) అనే నినాదంతో దేశవ్యాప్తంగా పాద యాత్ర చేయడం జరిగిందని, అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. గత ఎన్నో సంవత్సరాలు గా బీసీ రిజర్వేషన్ల కోసం, ఎస్సీ వర్గీకరణ కోసం అణగారిన వర్గాలు కొట్లాడిన ఫలితం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 15 నెలల్లోనే పారద ర్శంగా శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సర్వే నిర్వహించి ఆ సర్వే ఆధారంగా రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును చట్టబద్ధం చేయడం జరిగిందన్నారు. కులగణన సర్వేపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నో ఆరోపణలు అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా అణగారిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మాదిగ సోదరుల న్యాయ పోరాటాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై చట్టబద్ధం చేయడం జరిగిందన్నారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో, ఉద్యోగ నోటిఫికేషన్ల లో లబ్ది చేకూరే విధంగా రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు. మన జిల్లా వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామన్నారు. రిజర్వేషన్లపై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని రంగాలతో పాటు, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. బడ్జెట్లో ముఖ్యంగా మహిళా సంక్షేమం కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల మహిళా ఎమ్మెల్యే గా సంతోషం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రూ.195 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండీ సలీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, మాజీ కౌన్సిలర్ మహేష్, అమీరుద్దీన్ బోయ శరణప్ప, దొడ్డి కథలప్ప, గడ్డం వినోద్, యుసఫ్ తాజ్, డా.సాయిబాబు, అనిల్ కుర్వ మనోజ్, చిన్నయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 24న మరికల్ తైబజార్ వేలం



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో సోమవారం జరిగే వారంతపు సంతకు 2025-2026 సంవత్సరానికి గాను మరికల్ తైబజార్ వేలంను ఈ నెల 24న సోమవారం మరికల్ గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ తైబజార్ వేలంలో పాల్గొంటున్న వారు రూ.50వేలను గ్రామ పంచాయతీకి డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారు 24వ తేదీ ఉదయం 10 గంటల లోపు డిపాజిట్ చెల్లించాలని కోరారు. తేది 24.3.2025 అనగా సోమవారం ఉదయం 11 గంటలకు మరికల్ గ్రామపంచాయతీ ఆవరణలో తైబజారు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యాకు 30 శాతం నిధులు కేటాయించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ - నారాయణపేట

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , విద్య రంగం పట్ల వాళ్లకున్న చిత్తశుద్ధి నిరూపించుకున్నారని పీడీఎస యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయి కుమార్ అన్నారు. బుధవారం అసెంబ్లీలో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలొని సత్యనారాయణ చౌరస్తాలో గురు వారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అంతంత మాత్ర మే నిధులు కేటాయించారని ఇది అత్యంత దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, అధికారం చేపట్టినప్పటికీ ఇచ్చిన హామీని నెరవేర్చ కుండా రెండవ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య వ్యవస్థను, విద్యార్థులను అత్యంత దారుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే కాంగ్రెస్ సర్కార్ విద్యారంగానికి సగానికి తక్కువ కేటాయింపులు చేశారని, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ 12 శాతం నిధులు కేటాయిస్తే రేవంత్ రెడ్డి గతంలో 7.3 శాతం ఇప్పుడు 7.57 శాతం నిధులు కేటాయించి పెంచామని వాళ్లకు వాలే సంకలు గుద్దు కుంటున్నారని అన్నారు. స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే బడ్జెట్ పత్రాలలో విద్యారంగం అత్యంత దయనీయంగా ఉందని , గురు కులాలలో అరకొర సౌకర్య భవనాలలో వందలాది మంది విద్యార్థులు ఉంటున్నారని, వారికి కనీసం టాయిలెట్ సౌకర్యాలు కూడా లేవని అంగీకరిస్తూ పేర్కొన్నారు. ఉన్నత విద్యారంగం అభివృద్ధికి ఏ మాత్రం బడ్జెట్ పత్రాలలో కనీసం చర్చ లేకుండానే ముగించారని, విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభు త్వానికి కనీసం చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. విద్యను పూర్తిగా ప్రైవేట్పరం చేసేందుకే ఈ తరహా బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారని స్పష్టంగా అర్థమవుతున్నదని, ఇప్పటికైనా తెలంగాణలో ప్రజా స్వామిక వాదులు, మేధావులు, విద్యార్థి సంఘాలతో చర్చించి, విద్యారంగానికి అవసరమైన కనీస 30 శాతం నిధులతో బడ్జెట్ ను కేటాయించి, విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహే ష్, జిల్లా నాయకులు సాగర్, రాజు, నాయకులు గణేష్, విష్ణు, లక్ష్మి, శ్రీను, శ్రావణ్, రమాదేవి, వైష్ణవి, నితీష్, శంకర్ తోటి విద్యార్థులు పాల్గొన్నారు.



కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ - మఖ్తల్

మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 35మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి గుడిగండ్ల గ్రామానికి చేరుకున్న వారికి గురువారం కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, భరత సింహారెడ్డి, సిపి తిరుపతయ్య, కురువ రమేష్, మేకల రాజు, కూసురు రాజు, ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ గుడిగండ్ల నాయకులు పాల్గొన్నారు.

ఎండలను దృష్టిలో ఉంచుకొని పనులు చేయండి

- ఈసీ మహిపాల్‌రెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్

ఎండలను దృష్టి ఉంచుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పనులు చేయాలని ఈసీ మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పగిడిమర్రి గ్రామంలో జరుగుతున్న మట్టి బైండింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ వేసవిలోరోజురోజుకు ఎండలు ఎక్కువైపోతున్నాయని, వాటిని దృష్టి ఉంచుకొని ఉదయం 6 లేదా ఏడు గంటలకు పని ప్రదేశంలో కూలీలు వచ్చి ఉదయం 11 గంటల 30 నిమిషాల వరకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనులు చేసుకుని వెళ్లాలని కూలీలకు సూచించారు. కొలతల ప్రకారం.. పనులు చేస్తే కూలీలకు రోజు కు దాదాపు రూ. 300లు దాకా వస్తుందని పేర్కొన్నారు. పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సీనియర్ మేట్ ఇస్మాయిల్ .కూలీలు పాల్గొన్నారు.

ఎస్ఐకి వినతి

నవ తెలంగాణ - మరికల్

మరికల్ గ్రామం చుట్టూ ప్రక్కన ప్రాంతంలో ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ సందర్భంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్‌లో మునిగిపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మరికల్ యువక మండలి అధ్యక్షులు నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి ఎస్ఐ రాములకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఈ బెట్టింగ్ వ్యసనం కారణంగా పేద కుటుంబాల వారు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కొంత మంది అప్పుల పాలై కుటుంబంలో సక్యతను కోల్పోతున్నారన్నారు. ఇటీవల కాలంలో, క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా కూడా యువత పెద్ద సంఖ్యలో బెట్టింగ్‌కు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.వీటిని ఉపయోగించి, చాలామంది తమ సంపాదనను కోల్పోతున్నారన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నియంత్రించేందుకు, వీటిపై నిఘా పెట్టి, సంబంధిత అధికారుల సహాయంతో వాటిని నిరోధించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికి గ్రామంలోని ప్రధాన కూడళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫేలు, ఇతర ప్రదేశాలలో బెట్టింగ్ జరిగే అవకాశాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, యువతలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమస్యను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్ఐని కోరారు. ఎస్ఐ మాట్లాడుతూ నిఘా చేపడతామని వారిపై కఠిన చర్యలు చేపడ్తామని తెలిపారు.



పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదో తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు గాను పరీక్ష కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 40 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7,717 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు గాను 40 మంది చీఫ్ సూపరింటెం డెంట్‌లను, 430 మంది ఇన్విజిలేటర్ లు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 14 మంది సెంటర్ కస్టోడియన్‌లు, 40 మంది సిట్టింగ్ స్క్వాడ్ లు, 40 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మార్గాలలో ఆర్టిసి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో కూడా విద్యార్థులు సెల్‌ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లాలో మార్చ్ 5వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్ష లను ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఇసుక అందుబాటులో..
ఉండేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఇసుక సౌలభ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజోలీ మండలం తుమ్మిళ్ళ గ్రామంలో గుర్తించబడిన ఇసుక డీ-సిల్టేషన్ ప్రదేశాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడి భౌగోళిక పరిస్థితులను స్వయంగా గమనించి, ఇసుక తవ్వకాల ప్రక్రియ, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, నిర్మాణ రంగానికి, ప్రభుత్వ ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను సమర్థవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎండీసీ)ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇసుక డీ-సిల్టేషన్ ప్రదేశాన్ని సందర్శించారు. ఇక్కడ ఇప్పటికే ఇసుక నిల్వ ఉన్నట్లు గమనించి, దాని సరఫరాను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ, మైనింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి, ఇసుక తవ్వకం, నిల్వ, సరఫరాను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ తుమ్మిళ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి, ప్రాజెక్టు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, ఇన్‌డెంట్ చేసిన నీటి సరఫరా,సాగు అవసరాలు, తాగునీటి వినియోగం, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏ.డీ మైనింగ్ అధికారి రమణ, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, తహసీల్దార్ రామ్‌మోహన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గద్వాల బార్ అసోసియేషన్ ఎన్నిక



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల బార్ అసోసియేషన్ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్యాంసుందర్రావు, ఉపాధ్యక్షులుగా గుండయ్య, కార్యదర్శిగా షఫీ ఉల్లా, సంయుక్త కార్యదర్శిగా కె. దామోదర్ , కోశాధికారిగా విశ్వనాథ్ గౌడ, గ్రంథాలయ కార్యదర్శిగా మన్యంకొండ, క్రీడా కార్యదర్శిగా రామకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులుగా పీ. మాధవి లత, డి. వెంకట్ రమణ రెడ్డి, పటేల్ శేషి రెడ్డి, మధుసూదన్ బాబు లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పూజారి శ్రీధర్ వ్యవహరించారు.

ఓయూలో విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి

- వ్య.కా. స జిల్లా కార్యదర్శి జీ. రాజు

నవ తెలంగాణ- అలంపూర్

ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలను నిరసిస్తూ వైస్ ఛాన్సలర్ జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ప్రజాస్వామ్య హక్కులను రక్షించాలని, విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు తెలియజేస్తుందని అన్నారు. యూనివర్సిటీ సమస్యలపై నినదించే శక్తుల గొంతులు నొక్కి వేయడమేనని అన్నారు. సర్క్యులర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం వామపక్ష భావాలు పోరాటాలు, విద్యార్థుల సమస్యలపై జరిగిన పోరాటాలగడ్డగా యూనివర్సిటీ ఉందని అన్నారు. మహనీయుల జయంతులు, వర్ధంతిలు, సామాజిక న్యాయం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా అనేక భావాలపై చర్చలు జరుగుతున్న కేంద్రం ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రాన్ని హరించే విధంగా ఉన్న సర్క్యులర్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని హెచ్చరించారు.

డిజిటల్ స్క్రోలింగ్ బోర్డ్ ఏర్పాటు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని పెంచికలపాడు గ్రామంలో భవిష్య భారత్ ఎల్ టీ ఐ మినీ ట్రీ ఫౌండేషన్ వారి సహకారంతో పెంచికలపాడు గ్రామ పంచాయతీకి డిజిటల్ స్క్రోలింగ్ బోర్డును ఏర్పాటు చేశారు. గ్రామంలో జనాలకు కన్పించే విధంగా జనాలకు అర్థమయ్యేవిధంగా డిజిటల్ బోర్డులను గ్రామంలో ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హాలీంపాష, మబ్బురాళ్ల శివప్ప, డీలర్ ప్రణేష్,కల్లు రంగస్వామి, నారాయణ, బస్వారాజు, భాస్కర్, రాముడు, ఉరుకుందూ, మింత్రీ రాముడు, హనుమంతు, చౌడప్ప, పరుశరామ్ , నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కే.రాఘవ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నుంచి జరిగే పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని డీవో కె రాఘవ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చీఫ్ సూపరింటెంట్‌కు సూచించారు.వేసవి కావడంతో తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఆయనతో పాటు చీఫ్ సూపరింటెంట్ కే రాఘవ , ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బలిగేర రఘు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లో.. సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పాలీసెట్- 2025 కు ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడు ప్రిన్సిపాల్ టీ రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష రాయడానికి ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులనీ, డిప్లమా ఇన్ ఇంజినీరింగ్ (సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, , కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సులు, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఎనిమల్ హస్బెండరి, ఫిషరీస్ కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే వారు శుక్రవారం నుంచి ఏప్రిల్ 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీలకు రూ.250 , ఇతరులకు రూ. 500లు, ఆలస్య రుసుం రూ.100లతో ఏప్రిల్ 21 వరకు, రూ.300తో 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం మే 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మాదిరిగానే పాలిటెక్నిక్ సీట్లు అన్ని రాష్ట్ర విద్యార్థులకు కేటాయించనున్నట్లు తెలిపారు .పూర్తి వివరాలకు HTTPS://POLYCET.SBTET.TELANGANA.GOV.IN వెబ్సైట్‌ను సంప్రదించాలని కోరారు.

లే అవుట్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ నిబంధనల మేరకు.. లే అవుట్ల అభివృద్ధి జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం వడ్డేపల్లి మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్లు 190,289,298 ప్రాంతాల్లో లే అవుట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రణాళికకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు.సర్వే నంబర్ 190లో ఫైనల్ లేఅవుట్ తనిఖీ సందర్భంగా అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ లైన్లు,మ్యాన్‌హెూల్స్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని,ఓపెన్ స్పేస్‌లను పచ్చదనంతో అభివృద్ధి చేసి ప్రహరీ నిర్మించాలని సూచించారు. అనంతరం సర్వే నంబర్లు 289,298 ప్రాంతాల్లో లేఅవుట్‌ను పరిశీలించిన కలెక్టర్,నీటి వనరులు, అప్రోచ్ రోడ్లు,విద్యుత్,డ్రెయినేజ్ కనెక్షన్లు సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.లేఅవుట్‌కు సంబంధించిన భూమిని అధికారికంగా పరిశీలించి,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మంజూరు ప్రణాళికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజయ్య,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు,టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న,తహసీల్దార్లు వీర భద్రప్ప,ఎ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత..

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గోదాంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ సంబంధిత అధికారులు, వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లి కార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





బిల్లుల ఆమోదం పట్ల విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ - మల్దకల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరితమ్మ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతో ఆమోదం పొందిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంపై సీఎం రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు గద్వాల్ నియోజకవర్గ ప్రజానీకం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బీ.ఎస్.కేశవ్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మధు సూదన్ బాబు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమ లేష్‌లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్, ఎల్లప్ప, డీటీడీసీ నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్ యాదవ్, అచ్చన్న గౌడ్, కోటేష్, జమ్మిచేడు ఆనంద్, సురేష్, యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు, డీ.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, తిమోతి, టీఎస్ఆర్ జగదీష్, ఆనంద్ గౌడ్, చేపల చిన్న, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, ఎల్కూర్ తిమ్మప్ప, చింతరేవుల సురేష్, బెందల రాజేష్, నర్సింహులు, రాజేష్ కుమార్, కీఫాయిత్, జలీల్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ, తాలుకా, మండల, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ఆయా స్థాయిల అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం దరఖాస్తు తేదీని మే 19 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డీ. సరోజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు TOFEL/ GRE/GMAT/ IELTS నందు ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, యూ.కె , యూ.ఎస్.ఏ, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ ,జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో విశ్వవిద్యాలయాలలో చదువుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆసక్తిగల అభ్యర్థులు http:// www. epass. cgg.gov.in వెబ్సైట్ ద్వారా మే 19 వ తేదీ వరకు సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

22న జాబ్ మేళా..

గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించుటకు ఎం ఎ ఎల్ డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిని డాక్టర్ ఎం .ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గం. వరకు ఎమ్ఎఎల్ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనే నిరుద్యోగులు 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉండి ఎస్ ఎస్ సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలనీ అన్నారు. Magic Bus India foundation, Axis Bank, MedPlus, Muthoot finance హైదరాబాద్, గద్వాల లోని ఇతర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేటినుంచి పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 155 మంది విద్యార్థులు గట్టు జిల్లా పరిషత్ పాఠశాలలో 150 సంక్షేమ గురుకుల పాఠశాలలో 194 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతునట్లు ఎంఈఓ వీ నల్లారెడ్డి తెలిపారు. చీఫ్ సూపరిటెండెంట్‌గా గట్టు జిల్లా పరిషత్ పాఠశాలకు తిమ్మారెడ్డి , మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలకు రాజేశ్వరెడ్డి , సంక్షేమ గురుకుల పాఠశాలకు రెడ్డినాయక్ నియమిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయాలి



నవతెలంగాణ - గట్టు

10వ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు, పాఠశాలలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. విద్యార్థు లందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు వాహన దారులకు బైక్ లిఫ్ట్ అడిగితే ఇవ్వాలని, సకాలంలో ఎగ్జామ్ సెంటర్ల దగ్గర విద్యార్థులను దింపి సహకరించాలని కోరారు. ఏదైనా అత్యవసరం ఉన్న తన మొబైల్ నెంబర్ 87126 70294కు తెలియజేయాలని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందుగా చేరుకోవాలని, పరీక్ష రాయడానికి కావలసిన సామాగ్రిని (హాల్ టికెట్ ,పెన్ను, పెన్సిల్, స్కేలు ,రబ్బర్ ,షార్ప్నర్) విధిగా తీసుకువెళ్లాలని సూచించారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ మండలంలో గల 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లలో ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంఈఓ అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్ష నిర్వాహణ-విధి విధానాల పై నియమాలను పై చర్చించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎవరూ సెల్‌ఫోన్లు ఉపయోగించ కూడదని, పరీక్ష విధులకు సంబంధం లేని ఎవరినైనా కేంద్రంలోనికి అనుమతించవద్దని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌లకు తావు ఇవ్వకుండా విద్యార్థులు తమ తమ సామర్థ్యాల మేరకు ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, పరీక్షల నిర్వహణ సిబ్బందికి సూచించారు. మండల పరిధిలో 348 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని క్యాతూర్‌లో 26 మంది విద్యార్థులు, లింగనవాయిలో 16 మంది విద్యార్థులు, ఉండవల్లి గ్రామ పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్నారని తెలిపారు. అలంపూర్ పరీక్షా కేంద్రాల్లో 306 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమయ్యే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: GADWAL
O.S.No.360 OF 2021

BETWEEN:-
1.Sunandhamma W/o Samulu, Age: 55 years, Occ: Agriculture.
2. Kavitha W/o James D/o Samulu, Age:32 years, Occ: Agriculture.
3.Visharathi W/o Siman D/o Samulu, Age: 30 years, Occ: Agriculture, All are R/o Veniso mpuram Village, Ieeja Mandal,
.......Plaintiffs

And

Who so ever it may concern
......Defendents

NOTICE

ప్రజానీకానికి తెలియజేయడమేమనగా పై తెలిపిన ఒకటవ వాదికి భర్త మరియు రెండవ మూడవ, వాదులకు తండ్రి అయిన హరిజన సామెల్ అలియాస్ సామెల్ చట్టబద్ధంగా మరణించిన వ్యక్తిగా నిర్ణయించమని పై కోర్టు యందు సివిల్ దావా ఫైల్ చేసినారు కావున ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్న తేదీ 27-3-2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కోర్టు వారి ముందు హాజరు కాగలరు. లేని పక్షం లో పరోక్షంగా తీర్పు చేయబడును.

// కోర్టు ఉత్తర్వుల మేరకు//

S.Srikanth & Masoor
Advocates, Gadwal.
Mobile no.9440395833

బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం : బీఆర్ఎస్వీ

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బడ్జెట్ కేటాయింపులో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేశారని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, బీఆర్ఎస్వీ నాయకులు బడ్జెట్ పత్రాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.53 శాతమే అనగా రూ.23108 కోట్ల బడ్జెట్‌ను విద్యా రంగానికి కేటాయించడం పట్ల విద్య పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో ఇట్టే అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో దాదాపు రూ. 8,000 కోట్లు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు అనగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు.అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం రూ.23,108 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఈ బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా సరిపోని పరిస్థితి ఉన్నదని అన్నారు. విద్యా వ్యవస్థను పాతాళానికి తొక్కడం దుర్మార్గం అని అన్నారు. ప్రతి విద్యార్థికీ 5 లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్లో సున్నా, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసే లేదని, ప్రతి మండలానికి ఒకటి అని చెప్పి నేడు నియోజకవర్గానికి ఒకటి ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని అనడం దానికి బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతి మండలానికి ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు మోసమని అన్నారు. ప్రతి మండలంలో నవోదయ విద్యాలయంతో పాటు సమానంగా బీసీలకు ఒక కొత్త గురుకులం అని చెప్పి మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో హైస్కూల్ ఇంటర్ కాలేజీ మరియు ప్రతి నియోజకవర్గంలో ఒక డిగ్రీ కాలేజీ, జిల్లా కేంద్రంలో పీజీ కాలేజీలను నిర్మిస్తామని, బడ్జెట్ మాత్రం కేటాయించలేదన్నారు. రూ.3 లక్షల వార్షికో ఆదాయంలోపు ఉన్నవారికి బీసీలకు మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని ఉన్నత చదువులు చదివే వారికి పది లక్షల వరకు రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. ఉద్యమంలో చనిపోయిన విద్యార్థి అమరులకు రూ.25వేల పింఛన్ హామీ పచ్చి మోసమని అన్నా రు. 18 ఏళ్ల పైబడి చదువుకునే విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని, ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు 10 పాస్ అయితే రూ. 10000, ఇంటర్ పాస్ అయితే రూ. 15000, డిగ్రీ పాసైతే రూ.25000, పీజీ పాస్ అయితే లక్ష, పీహెచ్‌డీ, ఎంఫిల్ పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తామని చెప్పడం పచ్చి మోసం అన్నారు. దాదాపు రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఈ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉందన్నారు. వీటన్నిటికీ బడ్జెట్ కేటాయించకుండా విద్యారంగాన్ని అతలా కుతలం చేసిన ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బోయరాజు, సందేశ్,మాధవ్, నరేంద్ర, పవన్,జోయేల్, హరికృష్ణ, రాజు, రమేష్, నాగరాజు, బన్ను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవ తెలంగాణ- అలంపూర్

జాబ్ కార్డ్ ఉన్న ప్రతి నిరుపేద ఉపాధి కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు డిమాండ్ చేశారు. గురువారం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని క్రింది సింగవరం గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 15 వరకు గ్రామాలలో ప్రజలు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఉపాధి కూలీలకు అధికారులు జాబ్ కార్డులు ఇవ్వనందువల్ల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజలకు, వ్యవసాయ కూలీలకు అధికారులు సకాలంలో జాబ్ కార్డులు ఇచ్చి ఉంటే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ. 12 వేలు వచ్చేవని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు జాబ్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల చాలామంది నిరుపేద కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు దూరం అవుతున్నారని అన్నారు. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు జాబ్ కార్డులు ఇవ్వాలని కోరారు. జాబ్ కార్డ్ ఉన్న ప్రతి నిరుపేద ఉపాధి కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగులో ఉన్న ఉపాధి నిధులు విడుదల చేయాలని, ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రభుత్వం ఇస్తున్న రూ. 12వేలు అందరికీ అందాలంటే బడ్జెట్లో రూ.6 వందల కోట్లు సరిపోవని, రూ.3వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. క్రింది సింగవరం గ్రామంలో 3 చేతి పంపులు చెడిపోయి ఏండ్లు గడుస్తున్న అధికారులు రిపేర్ చేయించడం లేదని, మిషన్ భగీరథ నీళ్లు రోజు రావడం లేదని, మిషన్ భగీరథ ట్యాంక్ కట్టకుండా కట్టినట్లు బిల్లు చేసుకున్నారని విమర్శించారు. వాటర్ ట్యాంక్ కు బోరు నీళ్లు, మిషన్ భగీరథ నీళ్లు వదలడం వల్ల నీళ్లు కలుషితమై గ్రామంలో ప్రజలకు దగ్గు, జలుబు, విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. వాటర్ ట్యాంక్ ను రెగ్యులర్‌గా శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ వేయాలని కోరారు. గ్రామంలో రైతుల పొలాలకు వేసిన రోడ్లు మరమ్మత్తులు చేయక వర్షాకాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు పొలాలకు పోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ఉపాధి హామీ నిధుల నుంచి రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని, లేనిచో ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుంచి బడ్జెట్ కేటాయించాలని కోరారు. వాస్తు మూఢవిశ్వాసాల పేరుతో ఉన్న స్మశాన స్థలాన్ని ప్రజలు ఉపయోగించుకోవడంలేదని అధికారులు అవగాహన కల్పించి ఉపయోగం లోకి తేవాలని అన్నారు. లేనిచో లక్షలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన వైకుంఠధామం శిథిలావస్థకు చేరుతుందన్నారు. జాబ్ కార్డులు, రేషన్ కార్డులు లేని వారికి తక్షణమే ఇవ్వాలని అన్నారు. గ్రామంలో ఉన్న 50 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు అందేలా అధికారులు చూడాలని అన్నారు. నేటికీ గ్రామాలలో ఉన్న చిన్న సన్నకారు రైతులకు రైతు భరోసా డబ్బులు పూర్తిస్థాయిలో అందలేదని రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ కాక రైతులు అయోమయానికి గురి అవుతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 156 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. లెవెల్ వన్‌లో ఎంపికైన 31 మంది లబ్ధిదారులకు తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి స్థానిక సమస్యలపై సమరం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, పురుషోత్తం, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.